క్లుప్తంగా

బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన వారికే మద్దతు



పెర్కిట్(ఆర్మూర్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించిన పార్టీలకు మాత్రమే తమ మద్దతు ఇస్తామని బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు రమేష్ యాదవ్ స్పష్టం చేశారు. పెర్కిట్‌లో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 60 శాతం కలిగి ఉన్న బీసీలకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. జిల్లాలో రెండు అసెంబ్లీ స్థానాలకు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగాధర్‌గౌడ్, పోశెట్టి, రాజేశ్వర్, శేషాద్రి, సత్యనారాయణ, హన్మాండ్లు, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే పథకాలు అందించాలి



వర్ని: అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మోస్రా మండలంలో అనర్హులకు, ఇళ్లు ఉన్నవారికి గృహలక్ష్మి పథకం మంజూరు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం మోస్రా ఎంపీడీవో భారతిని బీజేపీ నాయకులు నిలదీశారు. పేదలకు న్యాయం చేయకుండా అనర్హులకు లబ్ధి చేకూర్చితే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు భూపాల్‌రెడ్డి, వినోద్, అభిలాష్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వినాయక్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుదర్శన్‌గౌడ్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి




నందిపేట్(ఆర్మూర్): మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కజొన్నకు మద్దతు ధర ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. నాయకులు అన్వేష్‌రెడ్డి మందమహిపాల్, ముప్పగంగారెడ్డి, ఇంద్రుడు,గంగాధర్,భూమేష్,శ్రీను పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..



కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. కమ్మర్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మక్కలు క్వింటాలుకు రూ. 2090 మద్దతు ధర ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు మక్కలను రూ. 1800 నుంచి 1900 వరకు విక్రయించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్నారు. నాయకులు కట్ట సంజీవ్, గంగారాం, రమేష్‌రెడ్డి, హన్మంతు, ప్రవీణ్, అరుణ్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే తీర్మానాలు



కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేత సునీల్‌రెడ్డికి ఆదరణ పెరుగుతుండటంతో, మంత్రి వేములకు ఓటమి భయం పట్టుకుందని టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్‌యాదవ్ ఆరోపించారు. అందుకే మహిళలకు చీరలు, యువకులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్నారని, కుల సంఘాలలకు నిధులు ఇస్తూ, తీర్మానాలు చేయిస్తున్నారన్నారన్నారు. కమ్మర్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓట్లు వేస్తామని తెలియపరిచే తీర్మానాలు ఆర్టికల్ 320 ప్రకారం ఓటర్లను ప్రభావితం చేయడమేనని సుప్రీంకోర్టు గతంలో చెప్పిందని గుర్తు చేశారు. నాయకులు సుంకెట రవి, ప్రవీణ్‌రెడ్డి, రేవతి గంగాధర్, శ్రీను, రమేష్, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. మురికి కూపాలు

- దోమలు, పందులకు ఆవాసాలు
- ఇబ్బందుల్లో భీమ్‌గల్ వాసులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



భీమ్‌గల్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంటి పరిసర ప్రాంతంలోని ఖాళీ స్థలంలో నిల్వనీరు

భీమ్‌గల్: పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ స్థలాలు మురుగు నీటికి నిలయాలుగా మారాయి. దీంతో అవి దోమలు, పందులకు ఆవాసాలుగా మారడంతో ఆయా వార్డుల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద, విష జ్వరాలతో సతమతం అవుతున్నారు. దోమల నివారణకు వినియోగించాల్సిన ఫాగింగ్ యంత్రాల జాడ కనిపించడం లేదు. వర్షాకాలంలో కాలువల్లోని పూడికలు తొలగించి, మురుగు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

వణికిస్తున్న జ్వరాలు..

బడా భీమ్‌గల్ రోడ్డు ప్రాంతం, వేల్పూర్ రోడ్డు ప్రాంతాలే కాకుండా పలు వార్డుల్లోని ఖాళీ స్థలాల్లో మురుగునీరు నిల్వ ఉంటోంది. పారిశుద్ధ్య లోపంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. డెంగీ, టైఫాయిడ్, మలేరియా వంటి కేసులు నమోదు అవ్వడంతో ప్రజలు భయాందోళనకు గురవుతునారు. వైద్య చికిత్స కోసం ఆస్పత్రులకు తరలుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోవడం స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వారు స్పందించి ఖాళీ స్థలాల్లోని మురుగు నీటిని తొలగించాలని, పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తాం

- మూతపడిన నిజాంషుగర్స్‌ను తెరిపిస్తాం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి



మాట్లాడుతున్న ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి

బోధన్: రాష్ట్రంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డిలు అన్నారు. నియోజకవర్గ ప్రజలు గతంలో వరుసగా మూడు సార్లు కాంగ్రెస్‌కు, రెండు సార్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి ఓట్లు వేశారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రాగానే మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని, ఇందుకు ఎన్నికల్లో రైతులు, ప్రజలకు బాండ్ పేపర్ రాసి ఇచ్చి భరోసా కల్పిస్తామన్నారు. వంద స్తంభాల గుడిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రాద్బలంతో దొంగ ఓట్ల నమోదు ప్రక్రియను గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేసి అడ్డుకున్నామని, 9వేలకు పైగా దొంగ ఓట్లను అధికారులు తొలగించారని, ఇది పార్టీ శ్రేణుల చేసిన పోరాట తొలి విజయమని పేర్కొన్నారు. బోధన్ ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి వచ్చిన కలిసి పని చేస్తామని పార్టీ నాయకుడు అడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. నాయకులు సుధాకర్‌చారి, బాల్‌రాజ్, మేక సంతోష్, ప్రవీణ్, మనోహర్ పాల్గొన్నారు.

ప్రజలకు జీతగాడిలా పనిచేస్తా



నందిపేట్(ఆర్మూర్): ఆర్మూర్ నియోజక ప్రజల అభ్యున్నతి కోసం జీతగాడిలా పనిచేస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ జీవన్‌రెడ్డి అన్నారు. 'నమస్తే నవనాథపురం' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా వాడవాడలా తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి పెద్ద దిక్కు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ ఆశీర్వాదాలతో ఆర్మూర్ నియోజకవర్గంలో రూ. వేల కోట్లతో అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం యమున, ఎంపీటీసీ గోదావరి, మచ్చర్ల సాగర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



ఆర్మూర్‌టౌన్/బోధన్‌టౌన్(బోధన్): ఆర్మూర్, బోధన్ పట్టణాల్లో సోమవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ప్రజలు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణ సమయంలో రూ. 50వేల నగదు కంటే ఎక్కువ తీసుకెళ్లరాదని సూచించారు. వాహనదారులు నగదును తీసుకువెళ్లే సమయంలో అందుకు సంబంధించిన రసీదులు, ధ్రువపత్రాలు ఉండాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదు రవాణ జరగకుండా తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్మూర్‌లోని పెర్కిట్ బ్రిడ్జ్ వద్ద సుమారు రూ.60వేల విలువ గల మద్యంను పట్టుకున్నారు. ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సురేష్ బాబు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

డొంకేశ్వర్ తహసీల్దార్‌గా రాములు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల నూతన తహసీల్దార్‌గా రాములు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మెదక్ జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన రవీందర్ నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు.

సాలూర తహసీల్దార్‌గా మల్లయ్య

బోధన్: సిరిసిల్లా జిల్లా నుంచి బదిలీపై వచ్చిన తహసీల్దార్ జంగంపల్లి మల్లయ్య సోమవారం సాలూర మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

బాధ్యతల స్వీకరణ

భీమ్‌గల్: భీమ్‌గల్ డిప్యూటీ తహసీల్దార్‌గా మధు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన రాజశేఖర్ బదిలీపై మెండోరా మండలానికి వెళ్లారు.

పంట రుణాల అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ సొసైటీ పరిధిలోని రైతులకు సోమవారం చైర్మన్ తంబూర్ శ్రీనివాస్ పంట రుణాలను అందజేశారు. వైస్ చైర్మన చేపూర్ రాజేశ్వర్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

కోటగిరి(రుద్రూర్): మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని సోమవారం మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ సందర్శించి, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



వర్ని: మండలంలోని జాకోరలో వివిధ అభివృద్ధి పనులకు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్లాల్ గిరి, ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. నాయకులు ఎంపీటీసీ సాయిలు, గణేష్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల నిర్మాణానికి..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో హైమాస్ట్ లైట్ల నిర్మాణం కోసం వైస్ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న భూమి పూజ నిర్వహించారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో ముస్లిం కమ్యూనిటీ హాల్, ప్రహరీ నిర్మాణానికి ఎంపీటీసీ రాంరాజ్‌గౌడ్ భూమిపూజ నిర్వహించారు. నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలంలో..

నవీపేట: మండలంలోని రాంపూర్‌లో పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ రుతుకల్పన, ఎంపీటీసీ లావణ్య భూమి పూజ చేశారు. ఉప సర్పంచ్ ప్రవీన్, బీఆర్ఎస్ మండల నాయకులు అల్లం రమేష్, మోహన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బోరుబావి పనులు ప్రారంభం

వేల్పూర్: వేల్పూర్‌లో బోరుబావి తవ్వకం పనులను బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ తీగెల రాధామోహన్, ఉపసర్పంచ్ పిట్ల సత్యం, ఎంపీటీసీ మహేశ్, ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దీపక్, ప్రసాద్, నాయకులు రేగుల్లరాములు, రాకేశ్‌చంద్ర ఉన్నారు.

నీటిట్యాంక్ నిర్మాణ పనులు..

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో మంచినీటి ట్యాంకు పనులను జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్ ప్రారంభించారు. ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఎల్లయ్య యాదవ్, సిబ్బంది ఉన్నారు.

నేడు నందిపేట్ మండల సమావేశం

నందిపేట్: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి నందిపేట, డొంకేశ్వర్ మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్‌లో అంబేద్కర్ మాల సంఘం, యాదవ సంఘం సభ్యులు సోమవారం మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డి అండగా నిలుస్తామని తెలిపారు. తీర్మాన ప్రతిని బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు.

కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బీఎడ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని పీడీఎస్‌యూ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరు కళాశాలలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. నాయకులు నదీమ్ అక్షయ్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణానికి విరాళం

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో దుర్గా మాత షెడ్డుకు సర్పంచ్ ద్యాగసరిన్ రూ. 31,116 సోమవారం విరాళంగా అందజేశారు. శ్రీరామ్ యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహానికి..

ఎడపల్లి(బోధన్): మండలకేంద్రంలో నిర్మిస్తున్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సోమవారం రూ.50వేలు విరాళం అందజేశారు. గ్రామస్తులు సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

వర్ని: మోస్రాలో సోమవారం పీఎం మోదీ చిత్రపటానికి బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు క్షీరాభిషేకం చేశారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ సుదర్శన్‌గౌడ్, నాయకులు మల్లారం లక్ష్మారెడ్డి, భూపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వర్ని: ఇటీవల జరిగిన అండర్ 17 ఖోఖో పోటీల్లో చందూర్ మండలంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థి రమాకాంత్ ప్రతిభ చాటి, రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్ ఫెడరేషన్ కోకో పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 13నుంచి వనపర్తి జిల్లాలో జరుగనున్న పోటీల్లో విద్యార్థి పాల్గొంటారని హెచ్ఎం సోమవారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని అభినందించారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని స్పందన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రమేశ్‌కుమార్ తెలిపారు.

భీమ్‌గల్: మండలంలోని చెంగల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని శిరీష రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. సోమవారం ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవీపేట: మండలంలోని ఖాదిరాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి ఏకరూపదుస్తులు, క్రీడా సామగ్రిని అందజేశారు. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన నాళేశ్వర్ గ్రామానికి చెందిన అజయ్‌ను సన్మానించారు. సర్పంచ్ సంధ్య రవి, నాయకులు హన్మాండ్లు, మురళి పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ఆస్పత్రి స్థలం పరిశీలన



నవీపేట: కబ్జాకు గురైన మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రి స్థలాన్ని డీఎంహెచ్‌వో సుదర్శనం సోమవారం పరిశీలించారు. ఆస్పత్రి స్థలాన్ని కబ్జా చేశారని కొందరు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ సర్వేయర్ వెంకటేశ్వర్‌రావ్ సర్వే చేయగా, డీఎంహెచ్‌వో స్థలాన్ని పరిశీలించారు. 20 గుంటల ఆస్పత్రి స్థలాన్ని కబ్జా చేశారని వారు గుర్తించారు. నివేదికను కలెక్టర్‌కు పంపుతామని ఆయన పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ నవ్య, సూపర్‌వైజర్లు దేవేందర్, శ్రీనివాస్, రెవెన్యూ సర్వేయర్లు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



డొంకేశ్వర్/ఆర్మూర్‌టౌన్: డొంకేశ్వర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ చాయచందు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ నాగిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాగర్, ఎంపీటీసీ శ్రీకాంత్ ఉన్నారు. అలాగే ఆర్మూర్‌లోని రెండోవార్డులో కౌన్సిలర్ ఖాందేష్ సంగీత మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

బాల్కొండ: మెండోరా మండలకేంద్రంలో సోమవారం వివిధ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపీపీ సుకన్య, జెడ్పీటీసీ తలారి గంగాధర్ అందజేశారు. బాబా, సర్పంచ్ మచ్చర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే సంక్షేమ పాలన

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి
- పార్టీ పథకాలపై ప్రచారం



మహిళలతో మాట్లాడుతున్న సుదర్శన్ రెడ్డి

బోధన్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పాలన సాగిందని, అన్ని సామాజిక వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి సమప్రాధాన్యత ఇచ్చామని కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సాలూర మండల కేంద్రంలో సోమవారం ఆయన 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీమంత్రి ఇంటింటికీ తిరుగుతూ, పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. మాజీ మంత్రికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి సన్మానించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న టపాసులు కాలుస్తూ, నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామన్నారు. నాయకులు తాహెర్‌బిన్ హందాన్, గడుగు గంగాధర్, గంగాశంకర్, అల్లె రమేష్, రాహుల్ లక్ష్మణ్, రవి, నాగేశ్వర్‌రావు, హన్మంత్‌రావు పటేల్, రమేష్, రవి పాల్గొన్నారు.

'గడపగడపకు కాంగ్రెస్' ప్రచారం




దాస్‌నగర్ వద్ద బస్సులో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. శంకోరా గ్రామంలో..



చేంగల్ గ్రామంలో..

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్‌లో సోమవారం కాంగ్రెస్ నాయకులు 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మండలంలోని దాస్‌నగర్ వద్ద ఆర్టీసీ బస్సులో ఎక్కి, నందిపేట వరకు ప్రయాణ సమయంలో కాంగ్రెస్ పథకాలను ప్రయాణికులకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలపాలని ప్రయాణికులను కోరారు.

వర్ని మండలంలో..

వర్ని: మండలంలోని శంకోర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ, పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు సురేష్ బాబా, రోహిత్, హనుమాండ్లు, ప్రవీణ్ గౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

భీమ్‌గల్ మండలంలో..

భీమ్‌గల్: మండలంలోని చేంగల్ గ్రామంలో పార్టీ నాయకుడు ముత్యాల సునీల్ ఆధ్వర్యంలో 'పల్లెపల్లెకు గుండెగుండెకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముత్యాల సునీల్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచి, తనను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



బోధన్‌లో ధర్నా నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

బోధన్‌టౌన్(బోధన్) సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల తోపాటు, తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. బల్దియాలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలన్నారు. నాయకులు మల్లేష్, శంకర్‌గౌడ్, కార్మికులు పర్వయ్య, గంగారాం, సీతారాం, శంకర్, మరియమ్మ, సైదమ్మ, పార్వతి, సంజీవ్, రాజు, లావణ్య, కళావతి కార్మికులు పాల్గొన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం



మాట్లాడుతున్న శివసేన పార్టీ నాయకులు


బోధన్: తెలంగాణలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పార్టీ పోటీ చేస్తోందని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపికిషన్ తెలిపారు. బోధన్‌లో సోమవారం ఆయన పార్టీ నేతలతో కలిసి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో ఈ నెలలో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని, సభకు మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే హాజరుకానున్నారని వెల్లడించారు. బోధన్‌లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. నాయకులు పాండవుల భూమయ్య, ప్రీతం,బండారుపల్లి కిరణ్, మధు, పడాల శ్రీను, రాజు, గంగాధర్, లోకేష్‌గౌడ్, లింగం పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులు ఊరేగించారు. తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు పీసీ గంగారెడ్డి, అయ్యప్ప శీను, బొబిడే కిషన్, మీనా చందు, బొండ్ల ఆనంద్ పాల్గొన్నారు.

సినిమాలు — తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ది ఎక్సార్సిస్ట్(ఇంగ్లీష్) - 11.25, 2.00, 7.35 ; మంత్ ఆఫ్ మధు (తెలుగు) 4.35 మామా మశ్చీంద్ర (తెలుగు) - 10.10
స్క్రీన్-2 –	మ్యాడ్(తెలుగు)-12.20, 6.40, 9.30 స్కంద (తెలుగు) - 3.10
స్క్రీన్-3 –	రూల్స్ రంజన్(తెలుగు) - 12.00, 6.40, 10.00 ; 800(తెలుగు) - 03.20
స్క్రీన్-4 –	మామా మశ్చీంద్ర (తెలుగు)- 11.40 ; జవాన్ (తెలుగు) 2.50 ; స్కంద - 6.15 ; చిన్నా (తెలుగు) 9.45